అనుదినం జనస్వరం



నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

సోమవారం 13 మార్చి 2023

పుట్ట మల్లేశం జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పురపాలక సంఘంలో ఆదివారం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశం జన్మదిన వేడుకలు అభిమానుల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.శాలువాతో సన్మానించారు.జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం



చైర్మెన్ వస్పరి శంకరయ్య, జిల్లా ఆర్టీఏ సభ్యులు పంతం కృష్ణ, బీఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కుండే సంపత్, కూలవెంకటేష్, పత్తి వెంకటేష్, ముదిగొండ శ్రీకాంత్, దయ్యాలసంపత్, పూలశ్రవణ్, కోనాపురం నాగరాజు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ జైనసుద్దీన్ జన్మదినవేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పురపాలక సంఘంలో ఆదివారం మాజీ ఎంపీటీసీ ఎండి జైనోద్దీన్ జన్మదిన వేడుకలు అభిమానుల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. శాలువాతో సన్మానించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ సభ్యులు పంతం కృష్ణ, జూకటి ఉప్పలయ్య, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, బండ్రుజహంగీర్,ఊట్కూరి సురేష్, కర్రె అజయ్, పరే రమేశ్,ఎండి ఖలీల్, పూల శ్రవణ్, మధు, చింటూ పాల్గొన్నారు.

పెట్టుబడి కొండంత..లాభం గోరంత

- రైతు సంఘం జాతీయ నాయకులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-హాలియా



రైతన్నలు నేటి పరిస్థితులలో సేద్యానికి కొండంత పెట్టుబడి పెట్టినా గోరంత లాభం కూడా రావట్లేదని, తక్షణమే రైతుల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేయాలని రైతు సంఘం జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హాలియాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పత్తికి కేవలం రూ.6,600లు మాత్రమే నిర్ణయించిందని, ఆ ధరని కూడా సీసీఐ అమలు చేయకపోవడంతో దళారీల చేతిలో రైతులు దగాకు గురవుతున్నారని, తద్వారా రైతులు తీవ్రంగా నష్టపోతు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ ఏడాది తెలంగాణలో పత్తి నకిలీ విత్తనాలు అధికంగా విస్తరించాయని, దాంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. రైతులకు అండగా ఉంటున్న సహకార సంఘాలపై కూడా కేంద్రం కుట్ర పన్నింది. రాష్ట్ర సహకార సంఘాల బిల్లు 2022 తెచ్చి ఆ గొడుగు కిందికి అన్ని సంఘాలను తీసుకొచ్చి లక్షల కోట్ల డిపాజిట్లు ఉన్న సహకార సంఘాలను కార్పోరేట్ చేతుల్లో పెట్టిందని విమర్శించారు. రాష్ట్రంలో సుమారు 60 లక్షలకుపైగా ఎకరాలకు వరి సాగవుతుందని, లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి ధాన్యం వస్తుందని, రాష్ట్ర ప్రభుత్వంపై కోపంతో కేంద్ర ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందుల పాలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తపరిచారు.

రాష్ట్ర ప్రభుత్వం నాగర్జునసాగర్ నియోజకవర్గంలో ఉపఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను తక్షణమే అమలు జరపాలని, ఈ నియోజకవర్గంలో బత్తాయి సాగు అధికంగా చేస్తున్నారని, పెద్దవూరలో జ్యూస్ ఫ్యాక్టరీ తక్షణమే అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాలియాలో 48 సర్వే నంబర్‌లో ఉన్న నివాస పేదలందరికీ కూడా ఇండ్ల పట్టాలు ఇవ్వాలని, తక్షణమే రోడ్లు, కరెంటు, డ్రెయినేజీ సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, వ్యవసాయ కార్మిక, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ప్రజా సంఘాల నాయకులు పొదిలి వెంకన్న, కారంపూడి ధనమ్మ, టావత్ రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

కోతులు, కుక్కల బెడద నుండి ప్రజలను రక్షించాలి

- స్వైర విహారం చేస్తున్న కుక్కలు
- ఇండ్లలోకి చొరబడుతున్న కోతులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



పురపాలక సంఘంలో కోతుల బెడద కుక్కల బెడద నుండి ప్రజలను అటవీశాఖ ,పురపాలక సంఘ అధికారులు రక్షించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఇలలోకి జొరబడి కోతులు పప్పుధాన్యాలు చిరుధాన్యాలు వంట సామాగ్రి ఎత్తుకు వెళ్తున్నాయని వివిధ కాలనీలా వాసులు వాపోతున్నారు. పళ్ళ షాపులపై కూరగాయల షాపుల వద్ద పళ్ళు కూరగాయలు ఎత్తుకెళుతున్నాయని దుకాణ యజమానులు చెబుతున్నారు.ఇండ్లపైకెక్కి స్టార్ టీవీ, సన్ డైరెక్టర్‌ల డిష్యులను ఊపుతుండడంతో సిగ్నల్ రావడంలేదని టీవీల వీక్షకులు వాపోతున్నారు. ఇళ్లలోకి చొరబడి చిన్నారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. దాబాలపై డిష్యులు, కోతులు ఊపడంతో సెట్టింగ్ చేసినప్పుడల్లా వందల రూపాయలు ఖర్చు అవుతున్నాయని లబోదిబోమంటున్నారు. డిష్ రీచార్జ్ చేయడంతోపాటు నెలలో కోతులు ఊపడం ద్వారా మరింత ఖర్చు పెరిగిందని చెబుతున్నారు. దాబాలపై ఎక్కి అపరిశు భ్రవాతావరణాన్ని సృష్టిస్తున్నాయన్నారు.దీంతో ప్రజలకు అనారోగ్యం సైతం గురయ్యే అవకాశం ఉందన్నారు.పట్టణంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. వేసవి కాలం కావడంతో కుక్కలకు మంచినీరు దొరకపోవడంతో, ఆహారం దొరకకపోవడంతో అవి విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. ఫంక్షణాలలో పెండ్లిలో ఇతర కార్యక్రమాలు అయినప్పుడు వీధి కుక్కలకు ఆహారం కావాల్సినంత దొరుకుతుంది.ప్రజలు కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలి.ఆలేరు పురపాలక సంఘంలోని బహదూర్‌పేట,సాయిగూడెం పట్టణంలోని అన్ని వార్డులలో ప్రజలు వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలని పురపాలక కమిషనర్ మారుతి ప్రసాద్ తెలిపారు. తీవ్ర వేసవి కారణంగా రానున్న రోజుల్లో మార్చి ,ఏప్రిల్, మే, జూన్ నెలలలో ఎండల తీవ్రత అధికంగా ఉండే కారణంగా నీటిఎద్దడి తలెత్తడంతో తాగునీరు దొరకక మూగ జీవాలు విచ్చలవిడిగా తిరిగే అవకాశం ఉందన్నారు.

ప్రజలు కోతుల పట్ల వీధి కుక్కల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ప్రజలు, విద్యార్థులు కోతులు కుక్కల పట్ల జాగ్రత్తగా తప్పనిసరిగా తీసుకోవాలి. కోతుల, కుక్కల గుంపుల కు దూరంగా ఉండాలి.కుక్క కోతి వెంబడించినప్పుడు పరిగెత్తకుండా ఒకేచోట నిలబడాలి. పిల్లలు అధికంగా ఉన్న తల్లి కుక్కల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలి. కుక్క,కోతి తరుముతుంటే వెనితిరిగి చూస్తూ పరిగెత్తరాదు.

పడుకున్నా కుక్కల పైన , కోతుల పైన రాళ్లు విసరకుండా ఉండాలి. కోతులు, వీధి కుక్కల సంతాన అభివృద్ధి చెందకుండా శాస్త్ర చికిత్స ఏర్పాటుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి.కుక్కల పట్ల కోతుల పట్ల అజాగ్రత్త అసలు పనికిరాదు.

కోతుల, కుక్కల పట్ల అజాగ్రత్త గ ఉండకూడదు

పురపాలక కమిషనర్-మారుతీ ప్రసాద్

ప్రజలు, విద్యార్థులు కోతుల కుక్కల పట్ల అజాగ్రత్తగా ఉండకూడదు. వేసవికాలం దృష్ట్యా కుక్కలు తగినంత ఆహారం నీరు దొరకక స్వైర విహారం చేసే ప్రమాదం పొంచి ఉంది. కుక్కల వృద్ధిరేటును తగ్గించేందుకు శాస్త్ర చికిత్స కొరకు ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నాం.త్వరలోనే కోతుల కుక్కల విడుదల అరికడతాం.ప్రజా సమస్యల పరిష్కారం కోసం పురపాలక అధికారులుగా పనిచేసే బాధ్యత మాపై ఉంది.

కోతుల నిర్మూలనకు తగిన చర్యలు తీసుకుంటాం

ఫారెస్ట్ అధికారి-వెంకటేశ్

కోతుల నిర్మూలన కోసం ప్రభుత్వం ఇప్పటికే మొక్కలు నాటి వనాలను తయారు చేసేందుకు ప్రణాళిక రూపొందించింది.అందులో భాగంగా హరితహారంలో మొక్కలు నాటడం నర్సరీలు పెంచడం ముమ్మారంగా జరుగుతున్నాయి .కోతులపట్ల ప్రజలు అజాగ్రత్తగా ఉండకుండా వాటికి దూరంగా అప్రమత్తంగా ఉండాలి.తప్పనిసరిగా కోతుల నిర్మూలనకు చర్యలు తీసుకుంటాం.

నేడు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ విస్తృతస్థాయి సమావేశం

- సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహ

నవతెలంగాణ-చౌటుప్పల్



ఈ నెల 13న చౌటుప్పల్ పట్టణకేంద్రం లోని గట్టు శ్రీరాములు ఫంక్షన్‌హాల్‌లో 10.30 గంటలకు సీపీఐ(ఎం) జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా కోరారు. ఆదివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో బొడ్డు అంజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. 13న ఉదయం 10.30 గంటలకు జెండావిష్కరణతో సమావేశం ప్రారంభమవుతుందని తెలిపారు. రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, భవిష్యత్తు కర్తవ్యాలు చర్చించనున్నట్లు తెలిపారు. పార్టీ రాజకీయ విధానాన్ని వివరించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. సమావేశానికి పార్టీ జిల్లా, మండలకమిటీలు, గ్రామశాఖ కార్యదర్శులు, ప్రజాసంఘాల సభ్యులు, పార్టీ సభ్యులు, సర్పంచులు,ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, ఉపసర్పంచులు, చైర్మెన్లు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఎమ్‌డి.పాషా, మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం, ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, నాయకులు గోశిక స్వామి, బొడ్డు అంజిరెడ్డి, ఉష్కాగుల శ్రీనివాస్, భావండ్లపల్లి స్వామి, ఉష్కాగుల రమేశ్, మొగుదాల రాములు, గంజి రామచంద్రం, చప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, బత్తులదాసు, రాజు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో నకిలీ రశీదుల పట్టివేత

- నకిలీరశీదులతో డబ్బులు వసూలు చేసిన జవాను హన్మంతునాయక్
- జవాన్‌పై కేసు నమోదు
- ఉద్యోగం నుండి తొలగించిన మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-సూర్యాపేట



పట్టణంలో వ్యాపారులకు నకిలీ రశీదులు ఇచ్చి, మున్సిపాలిటీ కమిషనర్‌ల ఫోర్జరీ సంతకాలు చేసి డబ్బులు వసూలు చేసిన సంఘటనలో జవాను హన్మంతునాయక్‌ను విధుల నుంచి తొలగించినట్టు మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి తెలిపారు.ఆదివారం ఆయన మున్సిపల్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు.ట్రేడ్, లైసెన్స్ చెల్లించాలని వ్యాపారులను అడిగినప్పుడు వారు రశీదులు చూపించారని, కాని రశీదులు మున్సిపాలిటీ ఇచ్చినవి కావని గ్రహించామన్నారు.నకిలీ రశీదులు ఇచ్చిన జవాను హన్మంతునాయక్ ను పిలిచి విచారించామన్నారు. వ్యాపారస్తులకు నకిలీ రశీదులు ఇచ్చినట్టు ఒప్పుకున్నాడని తెలిపారు.గతంలో పనిచేసిన కమిషనర్‌ల సంతకాలు కూడా ఫోర్జరీ చేసి పెట్టాడన్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లా స్టాంప్‌లు కూడా రశీదుల మీద ఉన్నాయని తెలిపారు.జవానుతో పాటు మీ సేవ యజమాని రాజునాయక్‌పై పోలీసుల విచారణ జరుగుతుందన్నారు.

ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

భారత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సంఘమిత్ర సేవా సమితి అధ్యక్షులు బొట్ల సంపత్ అన్నారు.మండలకేంద్రంలో ఆదివారం సుభాష్ చంద్రబోస్ విగ్రహం ఆవరణలో ఆయుష్మాన్ భారత్ లబ్దిదారులను ఆన్‌లైన్‌లో నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ దేశంలో 50 కోట్ల ప్రజలకు పథకం ద్వారా లబ్ది చేకూరుతుందన్నారు.లబ్దిదారులకు 3 వేల రకాల వైద్య సేవలు పూర్తి ఉచితంగా అందుబాటులోకి వచ్చాయన్నారు.ప్రజలంతా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పసుపునూరి వీరేశం, పంపరి లక్ష్మీనారాయణ, సముద్రాల కల్పన, కామిటీకారికృష్ణ, పులిపలుపులమహేష్, కంతులశంకర్, చింతకింది కీర్తి, చంద్రగిరి, వెంకటేశ్ పాల్గొన్నారు.



విక్రం సేవలు ప్రశంసనీయం

ఆలేరు టౌన్:సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు విక్రమ్ సేవలు ప్రశంసనీయమని ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి ఎక్కిరి సహదేవ్ అన్నారు. మండలకేంద్రంలో ఆదివారం విక్రమ్ 30వ వర్థంతిని పురస్కరించుకుని న్యూ డెమోక్రసీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సహదేవ్ మాట్లాడుతూ పీడిత, తాడిత ప్రజల కోసం, దున్నేవానికి భూమి దక్కాలని భారత విప్లవోద్యమ ఆకాంక్షలతో విక్రమ్ ప్రజల కోసం నిరంతరం ఉద్యమించాడని కొనియాడారు. ప్రతిఘటన పోరాటాల పిలుపుతో నల్లగొండ జిల్లా లో ప్రజలను పోరాటాల వైపు నడిపించాడని, రాష్ట్ర సెక్రెటేరియట్ సభ్యుడిగా, ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా కొనసాగుతూ, నూతన ప్రజాస్వామ్య విప్లవ సాధన కోసం పనిచేశాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడివయ్య, నేరేడుస్వామి, ఎం.బాల మల్లేష్, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు మాలోతు మోతిలాల్ ,ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గడ్డం నాగరాజ్, దార భాస్కర్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు మామిడాల ప్రవీణ్,న్యూ డెమోక్రసీ నాయకులు ఎం.కుమార్,వంగాల మధుసూదన్‌రెడ్డి, చింతకింది సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి పట్టణ పోలీసులు ప్రత్యేక తనిఖీలు

- 40 బైకులు సీజ్
- పట్టణ సీఐ సత్యనారాయణ

భువనగిరిరూరల్



:ఏకకాలంలో భువనగిరి పట్టణంలో మూడు చోట్ల భువనగిరి పట్టణ సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో భువనగిరి బైపాస్ రోడ్‌లో, నల్లగొండ ఫ్లైఓవర్ సమీపంలో , పట్టణంలోని జగదేవపూర్ చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేశారు.చాలా వాహనాలకు నెంబర్ ప్లేట్లు సరిగా లేని వాటిని గుర్తించి, 40 బైకులను పట్టుకొని సీజ్ చేశారు.సీజ్ చేసిన బైకులను భువనగిరి కోర్టులో సోమవారం ప్రొడ్యూస్ చేస్తున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా నడపడం పూర్తిగా చట్టవిరుద్ధమన్నారు.ప్రత్యేక తనిఖీల్లో ఆ వాహనాలను పట్టుకొని జరిగిందని తెలిపారు.ప్రతి ఒక్క వాహనానికి నెంబర్‌ప్లేటు సరిగా ఉండేవిధంగా వాహనదారుడు చూసుకోవాలని, లేనిపక్షంలో పోలీసులు చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలందించాలి

- శాసన మండల చైర్మెన్ గుత్త సుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



పేదలకు మెరుగైన వైద్య సేవలందించాలని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని చర్చి బజార్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన రివర్ హాస్పిటల్‌ను ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, ఎమ్మెల్సీ ఎంసీ. కోటిరెడ్డి, ట్రాకా చైర్మెన్ ఇస్లావత్ రామచంద్రనాయక్, ఆగ్రోస్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తుందని తెలిపారు. పేదలు మెరుగైన వైద్యం పొందే విధంగా ఆర్థిక సాయం అందిస్తుందని తెలిపారు. అన్ని రకాల వైద్య సేవలు అతి తక్కువ ధరకు అందించి వారి ఆరోగ్యాలను కాపాడాలని కోరారు. సేవా దృక్పథంతో వైద్యులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ చిట్టిబాబునాయక్, నాయకులు నూకల హనుమంతరెడ్డి, తలకొల శ్రీధర్, రవీందర్‌నాయక్, రవీందర్‌రెడ్డి, కందగట్ల అశోక్, మదర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిదని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం నార్కట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో నార్కట్‌పల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 42 మంది లబ్దిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ మేడి పుష్పలత శంకర్, గోపలాయపల్లి సర్పంచ్ గోసుల భద్రాచలం, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

స్టోన్ క్రషర్ల భారీ బ్లాస్టింగ్‌లను అరికట్టాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం



రెండు నెలలుగా స్టోన్ క్రషర్ల భారీ బ్లాస్టింగ్‌లను అరికట్టాలని జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తుంటే మైనింగ్ పొల్యూషన్ అధికారులు పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని,ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ మైలారం జంగయ్య అన్నారు.ఆదివారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.అధికారులు కనీసం ఎంక్వయిరీ కోసం రావడం లేదని, ఇకపై ఆ రెండు శాఖల పైనే ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. 20-30ఫీట్లకు మాత్రమే ప్రభుత్వ అనుమతి ఉండగా 100ఫీట్లకు పైగా క్వారీలు తవ్వుతూ రాళ్ళ సొమ్మును దోచుకుంటున్నారన్నారు. భారీ సౌండ్ వల్ల ఇండ్లన్నీ పర్రెలు పడుతున్నాయన్నారు.కరపత్రం ద్వారా గ్రామాల్లో ప్రజలను సమీకరించి త్వరలోనే కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.నష్టపోయిన ఇండ్లకు బోర్లకు తగిన నష్ట పరిహారం ఇచ్చేవరకు పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వట్టిపల్లి సుదర్శన్,మైలారం నర్సింహ్మ,ఊట్ల రమేష్,పరీద ప్రదీప్ కుమార్, మైలారం ఆశయ్య,ఊట్ల రాంబాబు,మైలారం సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ ఇండియా పోటీలకు యాదాద్రి భువనగిరి జిల్లా అథ్లెట్

నవతెలంగాణ-భువనగిరి



కర్నాటక రాష్ట్రంలోని ఉడిపిలో ఈనెల 10 నుండి 12 వరకు జరిగిన యూత్ జాతీయస్థాయి పోటీలలో అండర్-18 బాలుర 2000మీ స్టీపుల్ చేజ్ విభాగంలో యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలం, రాంపూర్ తండాకు చెందిన బానోతు చంద్రశేఖర్ ప్రసాద్ తృతీయ స్థానం సాధించారు.అండర్-18 జూనియర్ ఇండియా పోటీలకు అర్హత సాధించారు.జూనియర్ ఇండియా పోటీలకు ఎంపిక పోటీలకు కాబడిన చంద్రశేఖర్ ప్రసాద్‌ను కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి ధనంజనేయులు, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కోనేటి గోపాల్, జిల్లా కార్యవర్గం గోనూరు శ్రీనివాస్, ఫరీదా, మాటూరి వినోద్, వెంకటరమణ, ఉపేందర్, ఆంబోజు అనిల్, కోటేశ్వరరావు, యాదగిరి, యూసుఫ్, కబీర్, సీనియర్ క్రీడాకారులు, పుర ప్రముఖులు అభినందించారు



శ్రామిక మహిళా విముక్తితోనే సమానత్వం సాధ్యం

ఆలేరుటౌన్ : శ్రామికంగా మహిళలకు విముక్తితోనే సమానత్వం సాధ్యమవు తుందని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పంగ వరలక్ష్మీ అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించే వారోత్సవాలలో భాగంగ మండల కేంద్రంలో ఆదివారం ప్రగతిశీల మహిళా సంఘం శ్రీ కనకదుర్గ ఆలయం నుండి టీఎన్జీవో భవనం వరకు 150 మంది మహిళలతో కలిసి ర్యాలీ నిర్వహించారు.అనంతరం టీఎన్జీవో భవన్‌లో జరిగిన సభకు ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యు) జిల్లా అధ్యక్షురాలు శీలం ఇందిర అధ్యక్షత వహించారు.ప్రజా ఉద్యమాలలో మరణించిన మహిళలకు సభ జోహార్లు తెలుపుతూ నినాదాలు చేశారు.ప్రతిఘటన ఉద్యమ నాయకుడు మండడి సత్తిరెడ్డి (విక్రమ్ సారు) 30వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సమావేశంలో కొత్తపేట విజయ, పంగ సరిత, మున్నికౌర్, స్వరూప్, పి.జయమ్మ,పి.స్రవంతి, ఎస్.విజయ,రేణుక శ్రామిక మహిళలు, పాల్గొన్నారు.

కన్నుల పండువగా స్వామివారి కల్యాణం


వలిగొండ రూరల్:మండల పరిధిలోని మాందాపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణం వేద పండితులు కారంపూడి నర్సింహాచార్యులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి పైళ్ల శేఖర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు.కోలాట బృంద ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోలిపురంసాగర్‌రెడ్డి, దేవిరెడ్డి కమల, మాణిక్యంరెడ్డి, మాజీ సర్పంచ్ రాంరెడ్డి, మద్దెల మంజుల, భూపాల్‌రెడ్డి, సోలిపురం శ్రీకాంత్‌రెడ్డి, యాదిరెడ్డి, సోమిరెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

గోపాల్‌ను పరామర్శించిన హరిశంకర్‌గౌడ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సుధగాని ఫౌండేషన్ చైర్మెన్ సుధగాని హరిశంకర్‌గౌడ్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, నాగారంలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కాలు శస్త్రచికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాజీ సర్పంచ్ గుండ్ల గోపాల్‌ను పరామర్శించారు.ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో సుధగాని ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
సోమవారం 13 మార్చి 2023



పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యంన్నీ పోలీసులు పట్టుకున్న సంఘటన ఆదివారం నార్కట్‌పల్లిలో జరిగింది. స్థానిక ఎస్సై రామకృష్ణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో మాంద్ర గ్రామ శివారు నుండి నార్కెట్‌పల్లి గ్రామ వైపుకు పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న నమ్మదగిన సమాచారం మేరకు టీఎస్30టీఏ4242 వాహనాన్ని పట్టుకుని చేసి పరిశీలించగా అందులో సుమారు 80 క్వింటాల పీడీఎస్ బియ్యం ఉన్నాయని తెలిపారు. అట్టి బియ్యంలోడ్తో ఉన్న డీసీఎంను డీసీఎంలో ఉన్న ఇద్దరు వ్యక్తులు దారావత్ వెంకటేష్, మెగవత్ నవీన్ అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పేర్కొన్నారు.

గుండెపోటుతో బీఆర్ఎస్ నాయకుడు ఆబిద్ మృతి

నవతెలంగాణ-నల్లగొండ




నల్లగొండ పట్టణం రహ్మత్ నగర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఎండీ.ఆబిద్ శనివారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆయన 26వ వార్డు కౌన్సిలర్ ముహమ్మద్ బషీరుద్దీన్‌కు ప్రధాన అనుచరుడు, అత్యంత సన్నితుడిగా ఉన్నారు. కల్మషం లేని మనస్సు, ఎప్పుడూ మొఖంపై చిరునవ్వు, ఆత్మీయ పలకరింపు ఆబిద్‌కే సొంతం. గతంలో టీడీపీలో పని చేసిన ఆబిద్ తర్వాత బషీరుద్దీన్‌తో పాటే గులాబీ కండువా కప్పుకున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆబిద్ మృతిపట్ల కౌన్సిలర్ బషీరుద్దీన్, పిల్లి రామరాజు యాదవ్, పట్టణ ప్రముఖులు, మత గురువులు సంతాపం వ్యక్తం చేశారు. ఆబిద్ కుటుంబానికి ధైర్యం ఇవ్వాలని దేవున్ని ప్రార్థించారు.

పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

- నిమిషం నిబంధన అమలు
- అన్ని ఏర్పాట్లు పూర్తి
- మెరుగైన ర్యాంకు కోసం కృషి
- నవతెలంగాణతో డీఐఈఓ దస్రు నాయక్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఈనెల 15 నుండి ప్రారంభం కానున్నాయి. ఇందుకోసం సంబంధిత శాఖ పటిష్ట ఏర్పాట్లు చేస్తోంది. సీసీ కెమెరాల నిఘా నీడలో మాస్ కాపీంగ్, చూచిరాత ఘటనలకు తావు లేకుండా పర్యవేక్షణకు సిద్ధం చేశారు. ఇటీవల నిర్వహించిన ప్రయోగ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఇదే క్రమంలో రాత పరీక్షల నిర్వహణకు అధికారుల సమయత్తంపై జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దస్రు నాయక్‌తో నవతెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూ నిర్వహించింది. గత ఏడాది ఫలితాలలో రాష్ట్రంలో 8వ స్థానంలో నిలిచాం. ఈ స్థానం మరింత మెరుగయ్యేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించాం. విధివిధానాలపై అధికారులు, సిబ్బందికి సూచనలు చేశామని, ఏప్రిల్ 4 వరకు పరిక్షలు కొనసాగుతాయని వివరించారు.



జిల్లాలో పరీక్షా కేంద్రాలు, విద్యార్థుల సంఖ్య ఎంత?

జిల్లావ్యాప్తంగా 47 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశాం. 14,915 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 15,761 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు. విద్యార్థుల కోసం జిల్లాలో 12 ప్రభుత్వ కళాశాలలో 3 మోడల్ స్కూల్లు, 10 రెసిడెన్షియల్ స్కూలు, 22 ప్రయివేట్ స్కూళ్లలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశాం.

పరీక్షా కేంద్రాలలో మాస్ కాపీంగ్ నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

అన్ని పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు లేనప్పటికీ పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నాం. రెండు ఫ్లయింగ్, 4 సిటింగ్ స్క్వాడ్లు, డీఈసీ బృందం, హెచ్‌పీసీ కమిటీ ఉంది. నిరంతరం పర్యవేక్షిస్తూ ఉంటారు. పరీక్ష పత్రాలను సీసీ కెమెరా ముందు తెరచి పరీక్ష గదిలోకి చేరవేస్తారు. సమాధాన పత్రాలను అక్కడే ప్యాకింగ్ చేస్తారు. ఒక సీఎస్, డీవోలు మాత్రమే విద్యార్థుల హాజరు నమోదు కోసం సెల్ ఫోను వినియోగిస్తారు. మిగతా ఏ ఒక్కరు వాడటానికి వీలు లేదు. పరీక్షా కేంద్రానికి సమీపంలో జిరాక్స్ కేంద్రాల మూసివేత, 144 సెక్షన్ అమల్లో ఉంటుంది.

విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

విద్యుత్, ఆర్టీసీ, వైద్యాధికారులతో మాట్లాడడం. త్రాగునీరు ఏర్పాటు, సమయానికి అనుకూలంగా బస్సు సౌకర్యం, తరగతి గదిలో ఫ్యాన్లు, లైట్ల ఏర్పాటుతో పాటు ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఒక ఏఎన్ఎం ఉంటారు.

నిమిషం నిబంధన ఉందా? విద్యార్థులకు ఇచ్చే సూచన ఏంటి?

నిమిషం నిబంధన అమల్లో ఉంది. ఉదయం 8 నుండి పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఉంటుంది. తొమ్మిది గంటల తర్వాత నిమిషం ఆలస్యమైన ఎట్టి పరిస్థితులలో అనుమతి ఉండదు. విద్యార్థులు గంట ముందే చేరుకోవాలి. దూర ప్రాంతాల నుండి వచ్చేవారు ఉంటే అప్రమత్తంగా ఉండాలి. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు.

హాల్ టికెట్ల జారీ విషయంలో విద్యార్థులకు సమస్యలు వస్తూ ఉంటాయి..ప్రైయివేట్ యాజమాన్యాలు ఇవ్వకుంటే ఎలా?

ఇంటర్ బోర్డ్ ఇప్పటికే స్పష్టం చేసింది. ఫీజుల పేరిట ఏ ఒక్క విద్యార్థి హాల్ టికెట్ ఆపడానికి వీలు లేదు. నెట్ నుండి విద్యార్థులే నేరుగా హాల్ టికెట్‌ను డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్ హాల్ టికెట్ పై ప్రిన్సిపాల్ సంతకం లేకుండా పరీక్షకు అనుమతి ఉంది. ఈ విషయంలో అధికారులు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం.


విద్యార్థులు ఒత్తిడి అధిగమించాలంటే ఎలాంటి సూచన చేస్తారు?

పరీక్షల సమయంలో విద్యార్థులు సమయానికి అనుగుణంగా, ప్రశాంత వాతావరణంలో చదువుకోవాలి. తల్లిదండ్రులు సహకరించాలి. పరీక్షా కేంద్రాలకు గంట ముందే చేరుకునేలా సన్నద్ధం కావాలి.

సమస్యాత్మక కేంద్రాలు ఏమైనా ఉన్నాయా?

నల్లగొండ జిల్లాలో సమస్యాత్మక పరీక్షా కేంద్రాలు ఎక్కడా లేవు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు అన్ని కేంద్రాల వద్ద పకడ్బందీగా ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి.

పరీక్షా కేంద్రాల చిరునామా, పేరు మార్పు వంటి సమస్యలు ఉంటే ఎలా?



జిల్లాలో అన్ని పరీక్ష కేంద్రాలు పాతవే. కేంద్రాల మార్పు లేదు. విద్యార్థులు హాల్ టికెట్ తీసుకోగానే పరీక్షా కేంద్రం నెంబర్‌తో సంబంధిత కళాశాల ఎక్కడ ఉందో తెలుసుకోవాలి. పరీక్షకు ఒకరోజు ముందే కేంద్రాన్ని గుర్తించాలి. అప్పుడు నేరుగా వెళ్లటానికి అవకాశం ఉంది.

గత ఏడాది జిల్లా ర్యాంక్ ఎంత? ఈసారి ఏ ర్యాంకు ఆశిస్తున్నారు?

గత ఏడాది ఫలితాలలో నల్లగొండది 8వ స్థానం. ఈసారి స్థానం మరింత మెరుగయ్యేందుకు కృషి చేస్తున్నాం. ఇప్పటికే ప్రత్యేక స్టడీ అవర్స్, చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు, ప్రతిరోజు పరీక్షలు నిర్వహించాం.

చలో ఢిల్లీని జయప్రదం చేయాలి

- ముఖ్యకార్యకర్తల సమావేశంలో డబ్బికార్

నవతెలంగాణ-మిర్యాలగూడ



కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న చేపట్టే చలో ఢిల్లీని జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. ఆదివారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని వాటిని తిప్పుకొట్టేందుకు భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్, మతోన్మాద అనుకూల విధానాలను ప్రతిఘటించాలని చెప్పారు. కార్మికుల హక్కులు, కార్మిక చట్టాల రక్షణ, నాలుగు లేబర్ కోడ్ల రద్దు, విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గించాలని, కొన్ని దినాలు తగ్గించి కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తృత చేయాలని డిమాండ్లతో 10 లక్షల మందితో చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మూడవత్ రవినాయక్, కల్లుగీత కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి చౌగాని సీతారాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పిలుట్ల సైదులు, ఐద్వా నాయకులు గాదె పద్మ నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, పరుశురాములు, ఆయూబ్, సైదమ్మ కందుకూరి రమేష్, గోవింద్‌రెడ్డి, రాంచంద్రు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన టీఎంఎస్ఆర్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశాలు

నవతెలంగాణ-నల్లగొండ



తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెసెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ 2 వ రోజు సమావేశాలు పట్టణంలోని హోటల్ మనోరమలో ఆదివారం ముగిశాయి. సంఘం ప్రధాన కార్యదర్శి రాజు భట్, కోశాధికారి కే.దుర్గప్రసాద్‌రావు నివేదికలను ప్రవేశ పెట్టారు. వాటిని కౌన్సిల్ సభ్యులు సమీక్షించి అడిగిన సందేహాలనింటికి ప్రధాన కార్యదర్శి, కోశాధికారి సమాధానం ఇవ్వడంతో ప్రధాన కార్యదర్శి, కోశాధికారి నివేదికలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ప్రధానంగా సేల్స్ ప్రమోషన్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలతో పటు మందుల రంగంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ కౌన్సిల్ సమావేశాల్లో చర్చించారు. ఈ సమావేశాలలో ఆస్ట్రాజెనెకా అనే బహుళజాతియా సంస్థ పెద్ద ఎత్తున సేల్స్ ప్రమోషన్ ఉద్యోగులను అన్యాయంగా తొలగించింది. తొలగించిన ఉద్యోగులను తిరిగి వెంటనే ఉద్యోగంలోకి తీసుకోవాలిని తీర్మానం చేశారు. ఈ తీర్మానాన్ని కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఎఫ్ఎంఆర్ఏఐ సంయుక్త ప్రధాన కార్యదర్శి కే.సునీల్‌కుమార్ కౌన్సిల్ సభ్యులను ఉదేశించి ప్రసంగిస్తూ దిశా నిర్దేశించారు. కౌన్సిల్ సమావేశాలను దిగ్విజయంగా నిర్వహించినందుకు నల్లగొండ శాఖను అభినందిస్తూ ప్రధాన కార్యదర్శి రాజు భట్ తీర్మానం ప్రవేశపెట్టారు. కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించారు. నల్లగొండ జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ ఆర్.రవికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు విద్యాసాగర్, సంయుక్త కార్యదర్శి నాగేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ సునీల్, దేబా శిష్‌రామ్, జిల్లా అధ్యక్షులు నిరంజన్, కోశాధికారి పీ.రమేష్, కార్యవర్గ సభ్యులు సుధాకర్, స్వామి, సాయిరాం, నరేష్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

విద్యా, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్



నవతెలంగాణ-డిండి

విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యతిస్తూ తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని దేవరకొండ శాసనసభ్యులు రామవత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం డిండి మండలంలోని చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న షష్ట్యబ్దిలో భాగంగా ఏర్పాటు చేసిన పూర్వ ఉపాధ్యాయుల, పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ గురుకుల పాఠశాలకు, ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిస్తున్నారన్నారు. కళావేదికను తూము మాణిక్యమ్మ దశరథరెడ్డి జ్ఞాపకార్థము వారి కుమారులు తూము నాగార్జునరెడ్డి విజయలక్ష్మి, తూము విష్ణువర్దన్‌రెడ్డి సుమిత్ర దంపతుల సహకారంతో నిర్మించిన కళావేదికను, సరస్వతీ విగ్రహాన్ని, పేర్వాల రజిత జంగారెడ్డి దంపతులు సహకారంతో నిర్మించిన పైలాన్లను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంలో జెడ్పీటీసీ మాధవరం దేవేందర్‌రావు దాతలు తూము నాగార్జునరెడ్డి, పేరువాళ్ళ జంగారెడ్డి పాఠశాల అభ్యున్నతికి మునుముందు మరింత కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ శ్రీనివాసరావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ గోరేటి పుల్లమ్మ రిటైర్డ్ నల్లగొండ డీఈఓ అడపాల నరసింహారెడ్డి, స్థానిక సర్పంచ్ ఏమిరెడ్డి సుధామణి వెంకటరెడ్డి, మల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, భగవంతరావు, ఏమిరెడ్డి జనార్దన్ రెడ్డి, ,బత్తిని వెంకటరెడ్డి, ముత్యాల శశిధర్ రెడ్డి, అడపాల జంగారెడ్డి, వద్ది జంగారెడ్డి, అబ్దుల్ రజాక్, తదితరులు పాల్గొన్నారు.

'గృహలక్ష్మీ' పేరిట మరో మోసం



నవతెలంగాణ-నకిరేకల్

బీఆర్ఎస్ ప్రభుత్వం గృహలక్ష్మి పథకం పేరుతో మరో మోసానికి పాల్పడుతుందని టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ విమర్శించారు. ఆదివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సొంత స్థలం ఉన్న పేదలకు ఇండ్లు కట్టుకునేందుకు మూడు లక్షలు ఇస్తామని ప్రకటించడం వెనక ఎన్నికల స్టంట్ ఉందని పేర్కొన్నారు. సొంత స్థలం లేని పేదల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్ల పాత బకాయిలు మాఫీ చేస్తున్నట్టు ప్రకటించడం మోసమే కదా అని పేర్కొన్నారు. సుమారు 80శాతం బకాయిలు లబ్ధిదారులు కట్టిన తర్వాత మాఫీ అనడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. బకాయిలు చెల్లించిన వారికి తిరిగి ఇస్తారా అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త పథకాలను హడావుడిగా ప్రవేశపెట్టి అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. ప్రభుత్వానికి పేదల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ప్రయివేటు భూములను కొనుగోలు చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సింగిల్ విండో మాజీ చైర్మెన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, నాయకులు ఎండీ.యూసుఫ్, అబ్దుల్ మజీద్, చెనగోని రాజశేఖర్‌గౌడ్, నర్సింగ్ మహేష్‌గౌడ్, వంటెపాక సతీష్, వెంకటేష్, నల్గొండ సాయి, నల్గొండ మహేష్, దైద సురేష్ , నవీన్ , మాచర్ల నరేష్, పందిరి సతీష్ పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-చింతపల్లి

ప్రతి ఒక్కరు వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామంలో శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ చైర్మెన్, చింతపల్లి జడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, ఎంపీపీ కొండూరు భవాని పవన్‌కుమార్, స్థానిక సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మెన్ మల్లోజు జగన్ చారి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్లు దంటు జగదీశ్వర్, కాశగోని యాదయ్య, ఆలయ ధర్మకర్తలు మాస మంజుల భాస్కర్, అండేకార్ హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులకు శంకుస్థాపన

చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామంలో శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయం రూ.10లక్షలతో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ పనులకు ఆదివారం దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి జడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, ఎంపీపీ కొండూరు భవాని పవన్‌కుమార్, స్థానిక సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మెన్ మల్లోజు జగన్‌చారి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మెన్లు దంటు జగదీశ్వర్, కాశగోని యాదయ్య, ఆలయ ధర్మకర్తలు మాస మంజుల భాస్కర్, అండేకార్ హరి ప్రసాద్, కంకణాల రాజేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ కిట్లు అందజేత

నవతెలంగాణ-నల్లగొండ

నల్లగొండ పట్టణ పరిధిలోని 3వ వార్డు పాతపల్లె గ్రామ కబడ్డీ జట్టు క్రీడాకారులకు ఆదివారం చింతపల్లి పరుషారాములు జ్ఞాపకార్థంగా ఆయన భార్య కబడ్డీ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి వజ్రమ్మ, మనవరాలు నిత్యశ్రీ, బల్లెం అయోధ్య, బల్లెం సాయి, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతతోనే మానసిక ప్రశాంతత

- ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఆధ్యాత్మిక చింతతోనే మానసిక ప్రశాంతత దొరుకుతుందని స్థానిక ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నెమ్మాని గ్రామంలో పురాతన ఆలయాల పునర్నిర్మాణం కోసం రూ.లక్ష విరాళాలను దేవాలయాల కమిటీ సభ్యులకు అందజేశారు. గ్రామాన్ని కలియ తిరుగుతూ పలు సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవ మార్గంలో నడవాలని న్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుర్రి యాదయ్య భీముడు, చిన్న తుమ్మలగూడెం సర్పంచ్ దాసరి రాజు వెంకన్న, కన్యబోయిన సైదులు, సత్తయ్య, లింగయ్య, బుర్రి మల్లేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వెల్మగూడెంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని వెల్మగూడెం గ్రామంలో రెండు రోజులపాటు బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు కన్నుల పండుగగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను స్థానిక సర్పంచ్ రావుల శ్రీను డీవీఎన్.రెడ్డి, దాచిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఏర్పాట్లు పూర్తిచేశారు. ఆదివారం ఉదయం 8 గంటలకు బేరం భాస్కర శర్మతో పాటు 10 మంది బ్రాహ్మణులు వేద మంత్రోచ్చారణల మధ్య శ్రీ మహాగణపతిపూజ, అఖండ దీపారాధన, నవగ్రహ ఆరాదన, మంటప దేవత ప్రతిష్ట తదితర కార్యక్రమాలు చేపట్టారు. ఈనెల 13, 14 తేదీల్లో రెండు రోజుల పాటు పూజా, తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. బొడ్రాయి ప్రతిష్ట ఉత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఉప సర్పంచ్ శ్రీనివాసరావు, దారెడ్డి ధర్మారెడ్డి, కొట్టే రామలింగయ్య ఆలయ కమిటీ చైర్మెన్ గ్రామస్తులు తదితరులు తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన పలు బాధిత కుటుంబాలను ఆదివారం బీఆర్ఎస్ నాయకులు బచ్చుపల్లి గంగాధర్‌రావు పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి చెందిన కందికంటి రామచంద్రయ్య, అబ్బగోని సైదులుగౌడ్ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి పదివేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న రావుల సైదమ్మ, పిల్లల లలితలకు వైద్య ఖర్చు నిమిత్తం ఒక్కొక్కరికి రూ. 5000 చొప్పున, పేద వృద్ధులు అయిన సిద్ధోజు సోమమ్మ, పైళ్ళ పార్వతమ్మ, షేక్ బేగం, పట్టే లచ్చమ్మ, సిద్ధోజు వెంకటరమణమ్మలకు మందుల ఖర్చుల నిమిత్తం రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ గోడేటి సైదులు, నాయకులు బుల్లెద్దు లక్ష్మయ్య, కందికంటి అంజయ్య, తుమ్మల నగేష్, కందికంటి పిచ్చయ్య, ఎల్లయ్య, చిరుముల శ్రీను, బీజీఆర్ సైన్యం ప్రతినిధులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకులకు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-నకిరేకల్

బీజేపీ నాయకుల భార్యలపై నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అహంకారపూరితంగా వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక మెయిన్ సెంటర్‌లో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బీజేపీ నాయకులకు చిరుమర్తి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ నరసింహ, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, రాష్ట్ర నాయకులు చేపూరి రవీందర్, గోలి ప్రభాకర్, గుడిగుంట్ల సాయన్న, పలస శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

దళిత అధికారులపై ఇంత వివక్షేనా..?

నవతెలంగాణ-చింతపల్లి

దళిత అధికారులపైన, దళిత ప్రజలపైన అగ్ర నాయకులు ఎందుకు ఇలా వివక్ష చూపిస్తారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి వింజమూరు కృష్ణ మాదిగ అన్నారు. ఆదివారం ఆయన చింతపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న దళిత అధికారి అయిన ఎస్సై రమేష్ సక్రమంగా పనిచేస్తున్న అధికారిని ఎందుకు ఎస్పీ ఆఫీసు అటాచ్ చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదే స్థానంలో అగ్రకులాల వారైతే అధికారులైనా, ప్రజాప్రతినిధులైన వెనుక వేసుకొస్తారని విమర్శించారు. ప్రజలకు ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించే అధికారిపై ఉన్నఫలంగా ఎస్సై పై వేటు వేయడం చాలా బాధాకరమన్నారు. అధికార పార్టీకి అనుకూలంగా లేకపోవడం అధికారి తప్పా...న్యాయ అన్యాయాలను ఎప్పటికప్పుడు రక్షించే అధికారిపై ఇలా బదిలీ చేయడం సరికాదన్నారు. ఎమ్మార్పీఎస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి, దళిత సంఘాలు బదిలీని ఖండిస్తున్నట్టు తెలిపారు. తక్షణమే ఎస్సై రమేష్‌ను పోలీస్ స్టేషన్‌కు రీ కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నల్లవెల్లి సదానందు, ఎర్ర జగన్, మాసం పెద్దయ్య, చాట్ల కిషన్, హనుమంతు, కురుమేటి వెంకటయ్య, సూరి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ భవనాలు పరిశోధనలకు కేంద్ర బిందువులు కావాలి

- పురుషుని విజయంలో స్త్రీ పాత్ర విలువైనది
- అందరికీ విద్యనందించాలనే గురుకుల విద్యాలయాల ఏర్పాటు
- తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరి గౌరీశంకర్

నవతెలంగాణ-నల్లగొండ



తెలంగాణ ప్రభుత్వం అన్ని కులాలను గౌరవించేలా వివిధ బీసీ సంఘాలకు నిర్మిస్తున్న ఆత్మగౌరవభవనాలు ఆయా కుల వృత్తులను ఆధునికరించేలా తమ జాతి అభివృద్ధికి పరిశోధన కేంద్ర బిందువులు కావాలని, సృష్టికి మూలం స్త్రీ అలాంటి మహిళా మణులను గౌరవించేలా సత్కారం చేయటం అర్హనీయమని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరి గౌరీ శంకర్ అన్నారు. విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాలలో పనిచేస్తున్న విశ్వబ్రాహ్మణ మహిళలకు ఆదివారం నల్గొండలోని హైదరాబాదు రోడ్డులో గల విశ్వకర్మ భవన్‌లో అందించిన విశిష్ట సేవా పురస్కారాల మహోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రచురణతో కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. సమాజానికి నాగరికత నాగరికతతో పాటు ఎన్నో అంశాలను తెలిపిన మూలపురుషుడు విశ్వకర్మ అని తెలిపారు. విశ్వబ్రాహ్మణ వంశీయులైన విశ్వకర్మ స్త్రీ శక్తిని గౌరవిస్తూ 48 మంది మహిళలకు సన్మానం చేయడం బృహత్తర కార్యక్రమం అని కొనియాడారు. చదివే ప్రపంచ జ్ఞానాన్ని నేర్పిస్తుందనే సంకల్పంతో బీసీ కులాల పిల్లలు ఉన్నత చదువులు చదివేలా కేజీ టు పీజీ ఉచిత విద్యను అందించేందుకు ప్రభుత్వం గురుకులాలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యతో బోధన సాగిస్తుందన్నారు. ప్రధాన వక్తగా విచ్చేసిన ప్రభుత్వం మహిళా కళాశాల ఘట్కేసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ దాసోజు పద్మావతి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి మహిళా విశిష్టత నేటి యువతరం పాటించాల్సిన అంశాలను కండ్లకు కట్టినట్టు వివరించారు. వేడుకల్లో చిన్నారులు చేసిన శాస్త్రీయ సంస్కృతిక నృత్య ప్రదర్శనలు హావభావాలను విశేషంగా ఆకట్టుకున్నాయి. విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు విశ్రాంత సూపరిండెంట్ కృష్ణమాచారి చిన్నారులను అభినందించి నగదు బహుమతులను అందజేశారు. అనంతరం వివిధ రంగాల్లో పనిచేస్తున్న 48 మంది మహిళలను ఉద్యోగులను ఘనంగా సన్మానించి జ్ఞాపికతో పాటు సర్టిఫికెట్లను అందజేశారు. సభలో స్వాగత ఉపన్యాసాన్ని. అసిస్టెంట్ ప్రొఫెసర్ విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ ప్రచార కార్యదర్శి బొడ్డుపల్లి రామకృష్ణ వివరించారు. విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి పెందోటి సోము మాట్లాడుతూ సేవా సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఉద్దేశము ఇతర అంశాలను నివేదికను సభకు తెలియజేశారు . విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు దాసుజు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ మారోజు నందకుమార్ ఆచారి, కొండోజు పుల్లయ్య, విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ మహిళా కార్యవర్గ సభ్యులు పర్వతం శోభారాణి, విశిష్ట అతిథులు సినిమా డైరెక్టర్ సూరోజు మంజుల తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సొల్లేటి పద్మ, దేవదాయశాఖ ఇన్స్‌పెక్టర్ బోధనకు సుమతి, అధ్యాపకురాలు కుచ్చెలకంటి పద్మజ, బీబీనగర్ అనురాధ, డాక్టర్ క్రాంతి, ప్రముఖ సిద్ధాంతి బేతోలు సత్యనారాయణ, తెలంగాణ గిడ్డంగుల శాఖ రీజినల్ మేనేజర్ అద్దంకి కృష్ణమాచారి, లైన్స్ క్లబ్ గోల్డ్ అధ్యక్షుడు కొల్లోరు శేఖర్, విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ కార్యవర్విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ నిర్వాహకులు దాసోజు బ్రహ్మచారి, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న నాటిక పోటీలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, మిర్యాలగూడ సాంస్కృతిక శాఖ కళాకేంద్రం సంయుక్త నిర్వహణలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి పద్య సాంఘిక నాటిక పోటీలు ఆకట్టుకుంటున్నాయి. మూడో రోజు ఆదివారం నాటిక పోటీలు కొనసాగాయి. ఈ పోటీలను ఎస్. రామ్ గోపాల్ ఆల్ ఇండియా రేడియో ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్. రాంగోపాల్, సీనియర్ న్యాయవాది చిరుమర్రి రఘురామారావు, ఆలయ ప్రధాన కార్యదర్శి కన్నెగుండ్ల రంగయ్య జ్యోతి ప్రజ్వలన చేసి నాటిక పోటీలను ప్రారంభించారు. ఆదివారం శ్రీ భక్త రామదాసు కళామండలి ఖమ్మం వారిచే నాటిక ప్రదర్శన"శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మహత్యం" (పద్య నాటకం)అరవింద ఆర్ట్స్ తాడేపల్లి గుంటూరు జిల్లా వారిచే నాటిక ప్రదర్శన వెండి అంచులు" సాంఘిక నాటిక పోటీలు నిర్వహించారు. ఈ నాటికలు ప్రేక్షకులకు ఆకట్టుకున్నాయి.

రెండవ రోజు కొనసాగిన కార్యశాల

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పరిశోధన పద్ధతులపై జరుగుతున్న మూడు రోజుల కార్యశాలలో భాగంగా ఆదివారం రెండవ రోజు ఆచార్య ఏ. ప్యాట్రిక్, ఆచార్య కే.స్టీవెన్సన్, డాక్టర్ మారం వెంకట రమణారెడ్డి వివిధ అంశాలపై చర్చించారు. ఆచార్య కే. స్టీవెన్సన్ పరిశోధన పత్రాల రచన ముద్రణ అంశాలపై చర్చించి తగు మెలకువలను వివరించారు. పరిశోధన ఫలాలు ప్రపంచానికి తెలియాలంటే ప్రామాణిక ప్రచురణ సంస్థల ద్వారా మాత్రమే సాధ్యమవుతుందన్నారు. అకడేమిక్ రంగంలో నిలబడాలనుకునేవారు తప్పనిసరిగా పరిశోధనలు, ప్రచురణలపై దృష్టి సారించాలన్నారు. ఆచార్య ఏ.ప్యాట్రిక్ పరిశోధనలో గణాంకాల ద్వారా విశ్లేషణలను వివరించారు. ఎంచుకున్న సమస్య, ఉద్దేశాలు దత్తాంశాల ప్రాతిపదికన వినియోగించాల్సిన గణాంక పద్ధతులను సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ డాక్టర్ ఆకుల రవి, కో కన్వీనర్ డాక్టర్ కొప్పుల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ధ్యానంతో మానసిక ప్రశాంతత'

నాగార్జునసాగర్ : శాస్త్రీయమైన ధ్యానం మానసిక ప్రశాంతతకు దోహదపడుతుందని సీనియర్ ప్రిసెప్టర్ మెడి కోవర్ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ శరత్‌చంద్రరెడ్డి తెలిపారు. ఆదివారం నాగార్జునసాగర్ పైలాన్‌లో నిర్వహించిన శ్రీ రామచంద్ర మిషన్ 43వ వార్షికోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలుత కార్యక్రమంలో స్టేట్ కోఆర్డినేటర్ నాగార్జునసాగర్ ఇన్చార్జి సత్యేంద్ర ప్రకాష్ స్వాగతం పలికారు. కోఆర్డినేటర్ నరేంద్ర రెడ్డి మానసికంగా, శారీరకంగా, భావోద్వేగా పరంగా అన్నింటిని అధిగమించడానికి ధ్యానం ఒక్కటే నివారణ అని తెలిపారు.

సిద్ధార్థ ప్రత్యేక పూజలు

దామరచర్ల : మండలంలోని తాళ్ల వీరప్పగూడెం-దామరచర్ల గ్రామాల సరిహద్దులో గల పోలేరు ముత్యాలమ్మ జాతరలో ఆదివారం ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ నల్లమోతు సిద్ధార్థ, డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ దుర్గంపూడి నారాయణరెడ్డి పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ దామరచర్ల మండల ప్రధాన కార్యదర్శి దారగాని వెంకటేశ్వర్లు, దామరచర్ల మాజీ సర్పంచ్ వీరబాబు, మండల నాయకులు బంటు రాము, పగిడి నరహరి,గోవింద్, గోపి, శ్రీనివాస్ రఫీ, సంపత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
సోమవారం 13 మార్చి 2023



సాయిబాబా గుడిలో 28వ వార్షికోత్సవం
నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోనే శిరిడి సాయిబాబా మందిరంలో ఆదివారం 28వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్ర పుష్ప నిరాజనం అలంకరణ వంటి కార్యక్రమాలను ఆలయ పూజారి హనుమకుమార్ శాస్త్రి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు త్రిపురమల్ల అంజయ్య, కార్య నిర్వహణాధికారి ఓరుగంటి నాగే శ్వర రావు, కోశాధికారి తోడుపునూరి శేఖర్, సహాయ కార్యదర్శి ఆకుల రాము, ఊరే వెంకయ్య, గజ్జి ప్రభాకర్, సీతా రామయ్య, వంకాయల లింగయ్య, కోట నాగే శ్వరరావు, నాగలక్ష్మి, రాజ్యలక్ష్మి, ఇందిరా, కొత్త కళావతి, కామేశ్వరి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దయాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు
నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని ఖాశీంపేట బేతెస్థ ప్రార్ధన మందిరంలో సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ డా దుర్గంప్రభాకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నంద్యాల దయాకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు.అనంతరం ఆయన కోసం చర్చిలో ప్రత్యేకప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో వల్లంపట్ల ఇజ్రాయెల్, ఆదిమల్లబాబు, సుధాకర్, మామిడి ఉపేందర్, మహేష్, ఉపేందర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.





రైతులను మోసం చేసిన సీఎం కేసీఆర్
నవతెలంగాణ-చివ్వెంల

తెలంగాణ రైతులను నమ్మించి రుణమాఫీ చేయకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ మోసం చేశాడని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు.సూర్యాపేట నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారం కోసం. హాత్ సే హాత్ జోడో అభియాన్ స్ఫూర్తితో పటేల్ రమేశ్‌రెడ్డి చేపట్టిన మహా పాదయాత్ర 24 వ రోజు ఆదివారం మండలంలో సంగోనితండా, పాడ్యనాయక్‌తండా, బొక్కలతండాకు ప్రవేశించింది. పాదయాత్ర 303 కిలోమీటర్లు పూర్తి చేసుకుంది. పాదయాత్రలో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజల సమస్యలను వింటూ నేనున్నానని భరోసానిస్తూ ముందుకెళ్తున్నారు. యాత్రకు హాజరైన ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ సెంటిమెంటుతో రెండు పర్యాయాలు గెలిచిన జగదీశ్‌రెడ్డి నియోజకవర్గ సమస్యలను గాలికి వదిలేశారన్నారు.తొమ్మిందేండ్లుగా బంగారు తెలంగాణ లక్ష్యం అని మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్,జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి తన కుటుంబాలను బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దుకున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెలుగు వెంకన్న, స్వామినాయుడు, గోపాల్‌రెడ్డి, నర్సిరెడ్డి, శివ, చందు, రామకోటి, రమేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం
నవతెలంగాణ-తుంగతుర్తి

గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు అన్నారు.ఆదివారం మండలపరిధిలోని అన్నారం గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం మండల పరిషత్ 15వ ఆర్థికసంఘం నిధుల నుండి 3 లక్షల రూపాయల విలువైన సైడ్ కాలువల పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు.ఈ మేరకు అన్నారం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారు.రాష్ట్రం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వహయాంలో పల్లెల్లో ప్రగతి కనువిందు చేస్తున్నదన్నారు.ఇదివరకులేని సంక్షేమ, అభివృద్ధి ఫలాలు, పేదలకు అందుతున్నాయన్నారు.ప్రజా క్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మిట్టగడుపుల అనోక్,ఎంపీటీసీ వంటల కృష్ణ,బీఆర్ఎస్ మండల నాయకులు కుంచాల శ్రీనివాస్‌రెడ్డి,తన్నీరు యాదగిరి,ఏటెల్గ శ్రీనివాస్‌రెడ్డి, మరికంటి సుజాత, సోమమ్మ, మల్లమ్మ పాల్గొన్నారు.



జాతీయస్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటిన 'మేరీమదర్' విద్యార్థులు
నవతెలంగాణ-తుంగతుర్తి

జాతీయస్థాయి కరాటే పోటీల్లో మండలకేంద్రంలోని మేరీమదర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు.అత్యంత ప్రతిభకనబరిచి గోల్డ్‌మెడల్స్ సాధించారు.ఆదివారం ఖమ్మంలోని చాంబర్ ఆఫ్ కామర్స్‌లో కీర్తిశేషులు పల్లా జాన్‌రాములు మెమోరియల్ వారు నిర్వహించిన నేషనల్ షోటోకాన్ కరాటే ఛాంపియన్‌షిప్-2023 లో పాల్గొని తమ సత్తా చాటారన్నారు.ఈ సందర్భంగా ఎం.మహాలక్ష్మి అండర్ 11,కె.ప్రత్యూష అండర్ 10,కె.వర్ధిని అండర్ 12, ఏ.నక్షత్ర అండర్ 11,సీహెచ్.మనోజ్ అండర్ 14, వి.అఖిలేష్ అండర్ 13, విభాగంలో ప్రతిభ కనపరిచి మెడల్స్ సాధించారు.ఈ మేరకు పాఠశాల ప్రిన్సిపాల్ మేరి విజ్జి,మేనేజర్ అలేసియా,వైస్ ప్రిన్సిపాల్ రిన్సీ, ఉపాధ్యాయ బృందం కరాటే మాస్టర్ రాజ్ కుమార్ ను విద్యార్థులను అభినందించారు.



విద్యతో పాటు అన్ని రంగాల్లోనూ ముందుండాలి
నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని కృష్ణవేణి గ్రీన్‌వుడ్ పాఠశాలలో శనివారం రాత్రి 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చైర్మెన్ తుమ్మ సరిత మారెడ్డి ప్రిన్సిపాల్ మారయ్యతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మారుతున్న సాంకేతిక పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ ఏవీ.కృష్ణారావు, ప్రిన్సిపాల్ రాజారెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత
నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోనే వేలపాటి వెంకట నరసయ్య ధర్మపత్ని సక్కుబాయిల కుమారుడు ఎన్నారై విర్లపాటి దయాకర్ శాంత దంపతులు ఆదివారం న్యూ వాసవి భవన్‌లో జరుగుతున్న వెంకటాచారి సుజాత దంప తుల కూతురు భవాని వివాహానికి 40 వేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. ఈ సహాయాన్ని వాసవి భవన్ కమిటీ అధ్యక్షులు వేర్లపాడు రమేష్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాశెట్టి అనంత రాములు, సామాజిక కార్యకర్త ఆకుల రాము వివాహం దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా వీర్లపాటి రమేష్ మాట్లాడుతూ కులాలకు, మతాలకు అతీతంగా తన సోదరుడు దయాకర్ చేస్తున్న ఆర్థిక సహాయాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా వీర్లపాటి దయాకర్ శాంత దంపతులను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.



19న మల్లు స్వరాజ్యం ప్రథమవర్ధంతిని జయప్రదం చేయండి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ఈనెల 19న తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ప్రథమవర్ధంతిని జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో జరిగిన పార్టీ సూర్యాపేటరూరల్, త్రీటౌన్‌కమిటీల సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈనెల 19న మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సందర్భంగా ప్రతి శాఖ ఉన్న అన్ని గ్రామాలలో ,మండల, పట్టణ కేంద్రాల్లో ప్రథమ వర్ధంతి సభలు ఘనంగా నిర్వహించాలని కోరారు. నాటి వీర తెలంగాణ విప్లవ పోరాటంలో మల్లు స్వరాజ్యం నిర్వహించిన పాత్ర మరువలేనిదన్నారు.లిందన్నారు. మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలకు పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా ,కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మార్చి 17 నుండి 29 వరకు రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా జన



చైతన్యయాత్రలు నిర్వహిస్తామన్నారు.కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ధరలు విపరీతంగా పెంచుతూ పేద,మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారం మోపుతుందన్నారు.దళితులు, మైనార్టీలు, క్రిస్టియన్స్‌పై బీజేపీ దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతూ మత సామరస్యాన్ని మంటగలుపుతోందన్నారు.దేశంలో ఉన్న సంపదను మొత్తం అంబానీ, అదాని వంటి పారిశ్రామికవేత్తలకు కట్టబెడుతూ ప్రభుత్వరంగాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు.లాభాల్లో ఉన్న ప్రభుత్వ సంస్థలను సైతం కార్పొరేట్‌శక్తులకు అక్రమంగా అప్పనంగా కట్టబెడుతుందని విమర్శించారు.రైతాంగం పండించిన పంటకు మద్దతు ధర కల్పించడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైందన్నారు.కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే వెనక్కు తీసుకోవాలని కోరారు.ఇటీవల ప్రకటించిన బడ్జెట్‌లో ఉపాధిహామీ చట్టానికి కోత విధించారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించేవరకు అలిపెరుగని ప్రజాపోరాటాలు నిర్వహించాలని కోరారు.పార్టీ సీనియర్ నాయకులు చెరుకు సత్యం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఐ(ఎం) 3 టౌన్ కార్యదర్శి మేకనబోయిన శేఖర్, సూర్యాపేట రూరల్ కార్యదర్శి మారం చంద్రారెడ్డి, జిల్లా కమిటీ సభ్యురాలు మేకనబోయిన సైదమ్మ, మండల, పట్టణ కమిటీ సభ్యులు మందడి రాంరెడ్డి, పందిరి సత్యనారాయణరెడ్డి, నారాయణ వీరారెడ్డి, నంద్యాల కేశవరెడ్డి, కామల్ల లింగయ్య, తీగల లింగయ్య, నాగిరెడ్డి శేఖర్‌రెడ్డి, రెడ్డి మోహన్‌రెడ్డి,గండమల్ల సోందు, నల్లమేకల అంజయ్య, నోముల ధనమూర్తి,జలగం సత్తయ్య పాల్గొన్నారు.

గిరిజనులందరికి అటవీ హక్కు పత్రాలివ్వాలి


• రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-మఠంపల్లి

సూర్యాపేట జిల్లాలో అటవీ హక్కుల చట్టం ప్రకారం దరఖాస్తు చేసుకున్న 4,200 మంది గిరిజనులు సాగుచేసుకుంటున్న భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ గిరిజన సంఘం గిరిజన చైతన్యయాత్ర ముగింపు సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటనకు, జిల్లాస్థాయి అధికారుల చేతలకు పొంతన లేదన్నారు. రాష్ట్రంలో అడవి హక్కుల కోసం దరఖాస్తు చేసుకున్న 12 లక్షల మందికి అటవీ భూములపై హక్కులు కల్పించాలి. హక్కు పత్రాలకోసం దరఖాస్తు చేసుకున్న ఎస్‌డీఎల్‌సీడీఎల్‌సీ సమావేశంలో కేవలం 84 మందికి 83 ఎకరాల భూమిపై హక్కులు ఇస్తున్నట్లు తీర్మానించారన్నారు. డివిజనల్ లెవెల్ కమిటీ ఎస్‌డీఎల్‌సీ, డీఎల్‌సీ సభ్యులుగా ఉన్న గిరిజన ప్రజాప్రతినిధులు జిల్లా అధికార యంత్రాంగాన్ని తప్పుదోవ పట్టించి, హడావుడిగా తీర్మానాలు పూర్తి చేయడంతో గిరిజనులు అటవీ హక్కుల పొందలేక నష్టపోతున్నారని తెలిపారు. అటవీ అధికారులు ఇష్టాను సారంగా సాటిలైట్ ఏవీ డేస్ దశాబ్దాలుగా పోరాడుతున్న గిరిజనుల పోరాటానికి చులకన చేయాలని చూస్తే ప్రభుత్వం పునాదులు కదిలిపోతాయని చెప్పారు. దరఖాస్తు చేసుకున్న గిరిజనులందరికి హక్కుపత్రాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ధీరావత్ రవి



నాయక్, సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాలోతు బాలు నాయక్, బానోతు రాజేందర్ నాయక్, రాష్ట్ర నాయకులు భూక్య పాండు నాయక్, మాలోతు నాగానాయక్, శీనునాయక్, రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నగరపు పాండు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు శీలం శీను, మండల కన్వీనర్ రస్ మియా, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, బీ.శంబయ, వీరమల్లు, హుజూర్‌నగర్ మండల కార్యదర్శి పోసబోయిన హుస్సేన్, వినోద్‌నాయక్, వాలీబాయ్, మాంగో నాయక్, శీనునాయక్, సైదులు, కంటుకోటయ్య తదితరులు పాల్గొన్నారు.



చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి
నవతెలంగాణ-తిరుమలగిరి

చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య డిమాండ్ చేశారు.మున్సిపల్ కేంద్రంలో మాలిపురం పద్మశాలికాలనీలో అదివారం చేనేత కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులందరికీ ప్రభుత్వం బట్టలు నేయడానికి తగిన మెటీరియల్ ఇవ్వాలి వాటితో పాటు వారు మగ్గం నడుపుకొని చీరలు నేయడానికి ప్రభుత్వం దళితబంధు లెక్క చేనేతబంధు ఇవ్వాలని కోరారు.జీఎంపీఎస్‌గా మేము ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.అనేకమంది చేనేత కార్మికులు సొంతిండ్లు లేక ఇంటిఅద్దెలు కట్టలేక, చేతినిండా పని లేక అనేకమంది చేనేత కార్మికులు ఈరోజుల్లో ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందిదన్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి చేనేత కార్మికులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇండ్ల స్థలాలు నిర్మించుకోవడానికి ఒక కుటుంబానికి రూ.10 లక్షలు ప్రవేశపెట్టిన అనేక సంక్షేమపథకాలు చేనేతు కార్మికులకు వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.చేనేత కార్మికులకు ప్రభుత్వం పెట్టుబడులు పెట్టి చీరలు, చెద్దర్లు,బట్టలు వేయించుకోవాలని కోరారు.ప్రభుత్వం నేరుగా వాటిని కొనుగోలు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మికుల సంఘంమండల సమన్వయకర్త వంగరి బ్రహ్మం, దుస్స రామ్మూర్తి సత్తయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలకు సిద్ధంకావాలి



నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 సంవత్సరాల కాలంలో కార్మికులపై అనేక వేధింపులు చేస్తున్నారని, అందుకే ఐక్య పోరాటాలకు సిద్ధంకావాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని అమరవీరుల భవనంలో నిర్వహించిన సీఐటీయూ మండల మహాసభలో వారు పాల్గొని మాట్లాడారు. కార్మిక చట్టాలు 29 ఉంటే నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకువచ్చి పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మార్చిడి చేశారని విమర్శించారు. కార్మికులు అనేక రంగాల్లో పనిచేస్తున్న వారికి రక్షణ కల్పించే ఈఎస్ఐ, పీఎఫ్, బోనస్ అమలు చేయడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయన్నారు. కార్మికులు పోరాటాలు చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాల చట్టాలను కార్మికులకు వ్యతిరేకంగా తీసుకురావడం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోసనబోయిన హుస్సేన్, సీఐటీయూ నాయకులు సురభి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అనంతరం మండల నూతన కమిటీని 13 మందితో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శ్రీలం శ్రీను, కొప్పుల వీరారెడ్డి, అలవాల కొండలు, పొదిల్ల నాగరాజు, చలి కంటి శ్రీను, లక్కమల్ల రత్నం, షేక్ గౌస్, ప్రసాద్, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, ఎల్లమ్మ నూకల రంగారెడ్డి ,గోపుల పుల్లయ్య ,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టుల సంక్షేమం విషయంలో దేశానికే రోల్ మోడల్ తెలంగాణ
నవతెలంగాణ-సూర్యాపేట

దేశంలో ఎక్కడా లేని విధంగా జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.జర్నలిస్టుల సంక్షేమం విషయంలో దేశానికే తెలంగాణ రోల్ మోడల్ అని అన్నారు.సమగ్రమైన సమాచారంతో, వాస్తవికతతో కూడిన వార్తలకు ఆదరణ, గుర్తింపు లభిస్తుందన్నారు.జర్నలిజం ఉద్యోగం కాదు సామాజిక బాధ్యత అన్న మంత్రి ,వృత్తి కి సామాజిక బాధ్యత తోడైతే అద్భుతాలు చేయవచ్చన్నారు.తెలంగాణ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఎస్వీకళాశాల ఆడిటో రియంలో జర్నలిస్టుల కోసం ఆదివారం రెండో రోజు నిర్వహించిన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్ర మంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 7 వేల అక్రిడిటేషన్ కార్డులు ఉంటే ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో 20 వేల మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్ సౌకర్యం కల్పించామని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించినందున సీఎం కేసీఆర్ ప్రెస్ అకాడమీకి రూ.42 కోట్లు సంక్షేమ నిధులు ఇచ్చారని తెలిపారు. 90 శాతం జర్నలిస్టులు మధ్యతరగతి వారు, ఆర్థిక స్థోమత లేని వారు ఉన్నారన్నారు.విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్ళి ఉమ్మడి నల్లగొండ జిల్లా లోని అన్ని నియోజకవర్గాల్లో పని చేస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇప్పించట్టానికి కృషి చేస్తున్నామన్నారు.అనంతరం శిక్షణా తరగతులలో పాల్గొన్నజర్నలిస్టులకు సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ,సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరి గౌరీశంకర్, బుచ్చయ్య,ఇస్మాయిల్, జర్నలిస్ట్ నాయకులు వజ్జె వీరయ్యయాదవ్, జహంగీర్,రాంబాబుగౌడ్, శ్రీనివాస్‌గుప్తా, శ్యామ్‌సుందర్‌రెడ్డి, జానయ్య, చందన్ తదితరులు పాల్గొన్నారు.

హత్ సే హత్ జోడో సమీక్షా సమావేశం

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలకేంద్రంలో జరగబోయే హత్ సే హత్ జోడో కార్యక్రమం విజయవంతం చేయుటకు ముఖ్య నాయకులతో ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు ఎలిసోజు నరేష్ మాట్లాడారు. రాహుల్‌గాంధీ పిలుపు మేరకు దేశంలో,రాష్ట్రంలో ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాల తీరును గడపగడపకు తిరిగి ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు.గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు మేలు చేసిన పథకాలను గుర్తు చేస్తూ మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం తోటే అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందనే విశ్వాసం కల్పించాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, కేవలం రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఫీజురీయా ంబర్స్‌మెంట్, పంటలకు గిట్టుబాటు ధర, ఆరోగ్య



భద్రత, యువతకు ఉద్యోగ అవకాశాలు, ధరణి పోర్టల్ రద్దు, రైతులతో పాటు రైతులకు కూడా రైతుబంధు ఒకే ఇంట్లో ఇద్దరికి పింఛన్లు సబ్సిడీ రుణాలు, ఇంటి నిర్మాణం కోసం రూ.7 లక్షలతో ఉచిత విద్య ఇలా అన్ని సంక్షేమ పథకాలు అమలుకు వస్తాయని ప్రజలకు సవివరంగా ప్రతి ఒక్కరికి చెప్పాలని కోరారు.బీఆర్ఎస్ ఒక చేయితో సంక్షేమ ఫలాలు ఇస్తూ మరో చేయితో వివిధ రకాల పన్నుల ద్వారా లాక్కుంటుందన్నారు.మూడు లక్షల రూపాయలతో డబుల్ బెడ్ రూమ్ ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు.నియోజకవర్గానికి కేవలం 3000 ఇండ్లు కేటాయించడం ఎంతవరకు సమంజసమన్నారు.ఈ సమావేశంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య కాంగ్రెస్ జిల్లా నాయకులు గంటా అమరేందర్‌రెడ్డి, గుండెపురి ఎంపీటీసీ ధరావత్ జుమ్మిలాల్, సర్పంచులు రావోజీ, ప్రేమ్ ప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లాక్య, నాయినినర్సన్న, పులిమామిడి యాదగిరి, బోనస్ పరుశరాములు, ఎస్టీ సెల్ చైర్మెన్ గుగులోతు రాజు, మండల నాయకులు కన్నెబోయిన మల్లయ్య, రాములునాయక్, సుధాకర్, గ్రామశాఖ అధ్యక్షులు గజ్జి లింగన్న, నాయిని కృష్ణ, బాలకృష్ణ కుర్ర శీను, మహేష్, రామ్‌సింగ్, దండుగుల యాదగిరి, కడారి మల్లేష్, దూపటి అశోక్, చిలుకలమధు, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి బాటలో ఆయన..!
• సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న రాజేష్‌రెడ్డి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మంత్రి జగదీశ్‌రెడ్డి బాటలోనే మండల పరిధిలోని మాచారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ముదిరెడ్డి రాజేష్‌రెడ్డి మంత్రి జగదీశ్‌రెడ్డి బాటలో పయనిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇటీవలే 10 లక్షల అంచనాతో మాచారం గ్రామం ఎస్సీ కాలనీలో, గుడిబండ తండాలలో సొంత ఖర్చుతో మినరల్ వాటర్ ప్లాంట్లను ప్రారంభించి నిర్మిస్తున్నారు. అంతే కాక గతంలో కొంతమందికి సైకిళ్లను పంపిణీ చేశారు. కాగా రెండవ విడత సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన తండ్రి ముదిరెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా ఆదివారం వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత పనులు చేసుకుంటున్న ఐదుగురికి సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమ కష్టాన్ని గుర్తించి తమకి చేయూత నందిస్తున్న రాజేష్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచారం ఎంపీటీసీ నాగు, గ్రామ ఉపసర్పంచ్ నాగయ్య, మాజీ ఎంపీటీసీ సైదులు, లింగయ్య, దుబని సైదులు, రాజేష్, గంగరాజు, సందీప్, వినయ్, సతీష్, లింగస్వామి, నాగరాజు, గంగరాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



మిషన్ భగీరథ నీటి సరఫరా బంద్
నవతెలంగాణ-చివ్వెంల

మిషన్ భగీరథ 18 ఎంఎల్‌డీ చివ్వెంల నీటి శుద్ధి కేంద్రంలో ఫిల్టర్ బెడ్ మరమ్మతులు చేయడం కోసం 13-03-2023 నుండి 14-03-2023 వరకు చివ్వెంల,ఆత్మకూర్, సూర్యాపేట మండలాలకు నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందనిఉప కార్యనిర్వాహక ఇంజనీర్ మిషన్ భగీరథ సబ్ డివిజన్ సూర్యాపేట రాజేందర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

బొడ్రాయి వార్షికోత్సవ ప్రచార రథం ప్రారంభం
నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బొడ్రాయి పున ప్రతిష్ఠ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 14న నిర్వహించే ఐదవ వార్షికోత్సవ ప్రచార రథాన్ని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రత్యేక పూజలు చేసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. బొడ్రాయి పున ప్రతిష్ట జరిగిన నాటి నుండి కోదాడ పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ ఆవుల రామారావు, రామినేని శ్రీనివాసరావు, పైడిమర్రి వెంకటనారాయణ, కౌన్సిలర్లు కోట మధు, గుండెల సూర్యనారాయణ, మేదర లలిత, మైస రమేష్, పట్టణ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, వేముల రాముడు, చింతల లింగయ్య పాల్గొన్నారు.

'మన శ్రమతో గెలిచి మన మీదనే కేసులు పెడుతుండు'
నవతెలంగాణ-కోదాడరూరల్

మన శ్రమ తో గెలిచి మన మీద నే కేసులు పెడు తుండని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమటి వరప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో హత్ సే హత్ జోడో యాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాపుగల్లు గ్రామంలో రహదారులు అన్ని కాంగ్రెస్ హయాంలో వేసినవే అన్నారు. గ్రామం అభివృద్ధి చెందింది అంటే అది కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అని చెప్పారు. మండల అధ్యక్షుడు తుమాటి వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ హత్ సే హత్ జోడో యాత్ర ద్వారా ఇంటింటికి తిరిగి గ్రామస్తుల సమస్యలు తెలుసు కోవాలన్నారు. మంగళవారం గుడిగుంట గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సీతారాంరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు రామారావు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



మహాలక్ష్మీ ఇన్‌ఫ్రా డెవలపర్ వెంచర్ ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలోని హౌసింగ్ బోర్డు వద్ద ఏర్పాటు చేసిన మహాలక్ష్మీ ఇన్‌ఫ్రా డెవలపర్ వెంచర్‌ను మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు ఆదివారం ప్రారంభించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన ప్లాట్ హెచ్‌ఎండీఏ రేరా అప్రూవ్ ప్లాట్‌లో భువనగిరి ప్రజలకు అందుబాటులో ఉండే ధరలకు విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ చింతల కిష్టయ్య, దుర్గా ప్రసాద్, నజీర్, బోనబోయిన వెంకటేష్, ప్రమేశ్వర్, మహే శ్వర్, రచ్చ శ్రీనివాస్,బబ్లూ పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో ఆదివారం పరెళ్ళి ఆంజనేయులు ఇటీవల మరణించినందున వారికి బీఆర్ఎస్ రూ.2లక్షల ఇన్సూరెన్స్ చెక్కును వారి కుమారుడు గణేష్‌కు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షుడు కర్రె వెంకటయ్య, సర్పంచ్ కొండం అరుణ అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం ఇలాగేనా?



- బఫ్ సిస్టంలో మార్చేసిన దేవస్థానం
- దెబ్బతింటున్న భక్తుల మనోభావాలు
- తాత్కాలిక అన్నదాన సత్రం లో భక్తులకు ఇబ్బందులు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం భక్తులకు ఏర్పాటుచేసిన అన్నదాన సత్రంలో ఎటువంటి సౌకర్యాలు కల్పించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.యాదాద్రి దేవస్థానంలో రోజుకు 500మంది భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నారు.కల్యాణం నిర్వహించే భక్తులకు దైవదర్శనంలో టోకెన్ తీసుకున్న భక్తులకు మధ్యాహ్నం 12 గంటల నుండి కొండ కింద అన్నదానసత్రంలో అన్నదానం చేపడతారు.

బఫ్ సిస్టం వలే అన్నదానం

భక్తులకు దైవసన్నిధిలో అన్నప్రసాదం స్వీకరించడం అంటే ఎంతో పుణ్యఫలం దక్కుతుందని భావిస్తారు.తాత్కాలికంగా ఏర్పాటు చేసిన అన్నదానంలో వివాహాలలో ఏర్పాటు చేసే విధంగా బఫ్ సిస్టం వలే అన్నప్రసాదం వడ్డిస్తుండడంతో ఇలాగేనా అన్నప్రసాదం స్వీకరించేదని భక్తులు పెదవి విరుస్తున్నారు ఫ్యామిలీతో వచ్చే భక్తులు నేల మీద కూర్చుని తింటుండడంతో అక్కడ పడ్డ అన్నప్రసాదాలను ఇతర భక్తులు తొక్కుకుంటు వెలుతుండడంతో మిగిలిన భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.

దెబ్బతింటున్న మనోభావాలు

దైవసన్నిధిలో అన్నప్రసాదం ఇష్టరితిన వడ్డిస్తుండడంతో భక్తుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి.కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన దేవాలయంలో దైవప్రసాదంగా భావించే అన్నప్రసాదాన్ని తాత్కాలిక ఏర్పాట్ల పేరుతో భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వడ్డించడం విమర్శలు దారితీస్తుంది. రూ.వందల కోట్లతో నిర్మాణం చేసిన ఆలయంలో అన్నప్రసాద వితరణ భక్తుల భక్తిభావం ద్వారా పాల్గొనే విధంగా ఏర్పాటు చేస్తే బాగుంటుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి



పాలరాజు,స్థానిక భక్తుడు



అన్నదానంలో భక్తుల బాధలు వర్ణణాతీతంగా ఉన్నాయి.చిన్నపిల్లలతో వచ్చిన భక్తులు అన్నదానంలో మరింత ఇబ్బందులు పడుతున్నారు.కూర్చునేందుకు బల్లలు ఉన్న వాటిని భక్తులకు ఉపయోగించడం లేదు.ఇప్పటికైనా అన్నప్రసాదంలో ఇతర దేవస్థానాల్లో మాదిరిగా భక్తులకు అన్ని ఏర్పాటు చేసి ఇబ్బందులు తొలగించాలి.



నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్డు నిర్మాణ పనులు పూర్తి

- రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో మిగిలిపోయిన రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు.వివిధ మండలాల నుండి ప్రజల నుండి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రతి శనివారం నిర్వహించే ప్రజా దర్బార్‌లో వినతులు అందుతున్నాయన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టే అభివృద్ధి పనులకోసం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును మరిన్ని నిధులు మంజూరు కోరుతూ కలిసి విన్నవించినట్టు తెలిపారు.యాదగిరిగుట్ట మండలం గౌరాయపల్లి గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డి(ఆలేరు నియోజకవర్గం ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన వ్యక్తి)నియోజకవర్గంలో అన్ని మండలాల్లో రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.ప్రతి మండలంలో ప్రజాదర్బారు నిర్వహించాలని ఎమ్మెల్యేను కోరారు.9 వ వార్డు కౌన్సిలర్ మోర్తాల సునీత రమణారెడ్డి వార్డు అభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి సహకరించినందుకుగాను కృతజ్ఞతలు తెలిపారు.వార్డు అభివృద్ధికి మరింత సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్టమల్లేశం, చింతకింది మురళి, మొరిగాడి వెంకటేష్, ఆడెపు బాలస్వామి, కుడేసంపత్, వడ్ల శోభన్‌బాబు, దయ్యాలసంపత్, ముదిగొండ శ్రీకాంత్, కోటగిరి ఆంజనేయులు, చిమి శివమాలు, బెదరకోటదుర్గేష్, ఏమే కల్యాణ్, బీఆర్ఎస్‌నాయకులు పాల్గొన్నారు.

త్రిపురలో బీజేపీ దాడిని ఖండించండి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జహంగీర్

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

సీపీఐ(ఎం)పై బీజేపీ చేస్తున్న దాడులను ప్రజాతంత్ర వాదుల ఖండించాలని ఆ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ పిలుపునిచ్చారు.ఆదివారం మండలంలోని పుట్టపాక గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.త్రిపుర ఎన్నికల అనంతరం చోటు చేసుకున్న ప్రభావిత ప్రాంతాలను సందర్శించడం కోసం వెళ్లిన సీపీఐ(ఎం) రాజ్యసభ పక్ష నేత ఎలమారం కరీం నేతృత్వంలోని ప్రతిపక్ష ఎంపీల బృందంపై అధికార బీజేపీ కార్యకర్తల దాడిని ఖండించాలన్నారు. త్రిపురలో మార్చి 2న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత వామపక్ష , ప్రతిపక్ష నాయకులపై దాడులు పెరిగాయన్నారు.దీనిలో పోలీస్ వ్యవస్థ పూర్తిగా విఫలమైందన్నారు.పదిరోజుల్లోనే వెయ్యికి పైగా దాడులు జరిగాయని వందల మంది కార్యకర్తలు గాయాల పాలయ్యారన్నారు.700 పైగా ఇండ్లు ధ్వంసం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.దాడికి పాల్పడిన వారిపైన కనీసం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, బీజేపీ ప్రభుత్వం అనుచరులుగా పనిచేయడం జరిగిందన్నారు.అదేవిధంగా బీజేపీ పాలిత ప్రాంతాలల్లో మహిళల మీద దళితుల మీద, ముస్లిం మైనార్టీల మీద దాడులు విపరీతంగా పెరిగాయన్నారు.మతోన్మాద భావజాలాన్ని అమలు జరపాలని కుట్ర దేశంలో బీజేపీ ప్రభుత్వం చేస్తుందన్నారు.మనుషుల మధ్య వైషమ్యాలు పెంచి పోషిస్తుందన్నారు.ఈ నేపథ్యంలో సీపీఐ(ఎం) బీజేపీ ప్రజా వ్యతిరేక విడనాడాలని .ప్రజలకు వివరిస్తూ ఈనెల 17 నుండి 29 వరకు జన చైతన్య యాత్రలు చేస్తున్నామన్నారు.ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు గుంటోజు శ్రీనివాసచారి, గడ్డం వెంకటేష్,పిట్ట రాములు, శివసెట్టి లాలయ్య, వర్కాల శేఖర్, రావిరాల మల్లేష్, పంకెర్ల యాదయ్య, కొంగరి మారయ్య పాల్గొన్నారు.



దుర్గమ్మఆలయంలో డీసీసీ అధ్యక్షుని ప్రత్యేకపూజలు

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో జరుగుతున్న దుర్గమ్మ పండుగకు డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య, వెంకన్న, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఏప్రిల్ 3 నుంచి 13వ వరకు పరీక్షలు

- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్
- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఏప్రిల్ 3 వ తేదీ నుండి 13 వ తేదీ వరకు ప్రతి రోజూ ఉదయం 9.30 గంటల నుండి 12.30 గంటల వరకు పదవ తరగతి పరీక్షలను అధికారులు పకడ్బందీగా నిర్వహించనున్నారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించనున్నట్టు అధికారులు తెలిపారు.

51 పరీక్షా కేంద్రాలు...9059 మంది విద్యార్థులు...

జిల్లాలో 267 ఉన్నత పాఠశాలలకు సంబంధించి 51 పరీక్షా కేంద్రాల ద్వారా 9059 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేశారు.

పరీక్షాకేంద్రాల వద్ద మౌలిక వసతులు...

పరీక్షా కేంద్రాలలో పరీక్షకు ముందు, తరువాత పారిశుధ్య చర్యలను చేపట్టాలని, టాయిలెట్స్ సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, నీటి పారుదల శాఖ అధికారులు పరీక్షాకేంద్రాలలో నీటి సౌకర్యం కల్పించనున్నారు.పోలీసు శాఖ ప్రశ్నాపత్రాల స్టోరేజీ, తరలింపు, పరీక్షా కేంద్రాల వద్ద పకడ్బందీ బందోబస్తు నిర్వహించనున్నారు.

జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వైర్లెస్ సెట్ ఏర్పాటు

పరీక్షలు ప్రారంభమై ముగిసేంత వరకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వైర్లెస్ సెట్‌తో ఒక అధికారి ఎల్లవేళలా అందుబాటులో వుండాలని, జిల్లాలో ఏర్పాటు చేసిన 6 రూట్లలో ప్రశ్నా పత్రాల పంపిణీ, జవాబు పత్రాలు భద్రపరిచే సమయంలో రెవెన్యూ, పోలీసు అధికారుల పర్యవేక్షణ ఉండాలని, పరీక్ష నిర్వహించే రోజులలో పరీక్షాకేంద్రాల వద్ద జీరాక్స్ సెంటర్లు మూసివుంచుతారు. వైద్య అధికారులు ప్రతి పరీక్షాకేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్స్, హెల్త్ కిట్స్ అందుబాటులో వుంచాలని తెలిపారు.ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షా సమయానికి విద్యార్థినీ విద్యార్థులు సకాలంలో హజరయ్యేందుకు రాష్ట్ర రోడ్డు రవాణా అధికారులు ముందస్తు కార్యాచరణతో రూట్ మ్యాపుల ఏర్పాటు చేశామన్నారు. పరీక్షాకేంద్రాలలో అంతరాయాలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని,ప్రీ పెయిడ్ మీటర్లు ఉన్న పరీక్షాకేంద్రాలలో పరీక్షలు పూర్తయ్యేవరకు విద్యుత్ సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ కనెక్షలు తొలగించవద్దని, అందుకు అన్ని అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవింగ్

- 24 కేసులు, 184 వాహనాలు స్వాధీనం
- రాచకొండ భువనగిరి డీసీపీ రాజేష్‌చంద్ర

నవతెలంగాణ-భువనగిరిరూరల్



యాదాద్రి భువనగిరి జిల్లావ్యాప్తంగా అన్ని పోలీస్‌స్టేషన్‌లో పరిధిలో భువనగిరి రాచకొండ కమిషనరేట్ డీసీపీ రాజేష్‌చంద్ర ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ నిర్వహించారు.జిల్లావ్యాప్తంగా వాహనాలకు నెంబర్‌ప్లేట్స్ లేని వాటిని, తప్పుడు నెంబర్‌ప్లేట్స్ గల వాహనాలను ఎక్కువగా రోడ్లపై తిరుగుతున్నందున వాహనాలను తనిఖీ నిర్వహించార న్నారు.నెంబర్‌ప్లేట్స్ లేని వాహనాలు, నెంబర్ సక్రమంగా లేనివి, నెంబర్ ట్యాంపరింగ్ గలవి, నెంబర్ తుడిచివేసిన వాహనాలపై స్పెషల్ డ్రైవ్ లో 124 కేసులు నమోదు కాగా, 184 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.వాహనాల పత్రాలను పరిశీలించిన తర్వాత వాహన నెంబర్‌ప్లేట్‌కు సరిచూసి వాటిని నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం వల్ల కలిగే నష్టాలను గురించి కౌన్సెలింగ్ ఇచ్చి, తర్వాత వారిని విడుదల చేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ మోటార్ వెహికల్ చట్టం 1988 నిబంధనల ప్రకారం వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ వాహనానికి సంబంధించిన చెల్లుబాటయ్యే పత్రాలు,వాహనం ముందు వెనకవైపు మోటార్ వెహికల్ చట్టం ప్రకారం సరైన నెంబర్ ప్లేట్ కలిగి ఉండాలన్నారు.లేనిపక్షంలో అలాంటి వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు.వెహికల్ తనిఖీ చేసే సమయంలో యాదాద్రి భువనగిరి పోలీసులకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వాహనదారులు తమ వాహనాలు సరైన నెంబర్‌ప్లేట్లను కలిగి ఉండాలని, లేనిపక్షంలో వారిపై సెక్షన్ 420 ఐపీసీ కింద ఫేస్‌బుక్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు.



మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

నవతెలంగాణ-మోత్కూర్

మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించి ఆర్థికాభివృద్ధి సాధించాలని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరి గౌరీశంకర్ అన్నారు. మహిళా దినోత్సవానిన పురస్కరించుకుని నల్లగొండ విశ్వబ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయిలో వివిధ రంగాల్లో రాణిస్తున్న 48 మంది విశ్వబ్రాహ్మణ మహిళలను సన్మానించారు.అందులో మోత్కూర్ మున్సిపాలిటీకి చెందిన మోత్కూరు సుజాత, చేపూరి సరస్వతి, సూరోజు జ్యోతి, కాంబోజు జ్యోతి, సూరోజు యాదలక్ష్మీలకు విశిష్ట సేవా పురస్కారం అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని మహిళలు కుటీర పరిశ్రమలతో పాటు పెద్ద పరిశ్రమలు పెట్టి పారిశ్రామికవేత్తలుగా ఎదిగి పదిమందికి ఉపాధి కల్పించేస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ దాసోజుపద్మావతి, విశ్వబ్రహ్మణ సేవా సంస్థ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసోజు శ్రీనివాస్, పెందోట సోము , ప్రచార కార్యదర్శి బొడ్డుపల్లి రామకృష్ణ, కోశాధికారి పర్వతం నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు ఏఎన్‌సీల టార్గెట్‌ను ఉపసంహరించుకోవాలి



భువనగిరిరూరల్ :ఆశాలకు ఏఎన్‌సీల టార్కెట్‌ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని,ఆశాలకు పని ఒత్తిడి తగ్గించాలని, ఫిక్సిడ్ వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అద్యక్షులు కల్లూరి మల్లేశం, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా కార్యదర్శి కసగోని లలిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం ఆశా వర్కర్స్ యూనియన్ భువనగిరి మండల పీహెచ్‌సీ కమిటీ సమావేశం పీహెచ్‌సీ యూనియన్ అధ్యక్షురాలు పల్లెపాటి జ్యోతి అధ్యక్షతన నిర్వహించగా వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశావర్కర్ల చేత వెట్టి చేయించు కుంటున్నారని విమర్శించారు .ప్రతి ఆశా కార్యకర్త భువనగిరిటౌన్‌లో ప్రతినెలా ఎనిమిది ప్రెగ్నెన్సీల కన్వర్మేషన్ చేపించాలని టార్గెట్స్ పెట్టి వేధిస్తున్నారని, ఈ విధానాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఆశావర్కర్లకు కనీస వేతనం ఇవ్వకపోగా ప్రతినెలలో మీటింగ్‌ల పేరుతో కంటివెలుగు పేరుతో మండలకేంద్రాలకు,దూర ప్రాంతాలకు తిప్పుతూ ప్రయాణచార్జీలు ఇవ్వడం లేదని,మరో వైపు వివిధ రకాల రికార్డ్స్ రాయమంటున్నారు. కానీ స్టేషనరీ ఖర్చులు ఇవ్వడం లేదని ప్రభుత్వం స్పందించి టీఏలు,స్టేషనరీ ఖర్చులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.గతంలో నిర్వహించిన సర్వేలకు డబ్బులు ఇవ్వలేదని,వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఆశాలకు పనిభారం తగ్గించాలని, సెలవులు వర్తింపజేయాలని, కనీసవేతనం ఇవ్వాలని, లేనిపక్షంలో సీఐటీయూ పెద్దఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఆశా యూనియన్ బొల్లెపల్లి పీహెచ్‌సీ అధ్యక్షురాలు పల్లెపాటి జ్యోతి, జిల్లా కోశాధికారి పుష్ప,నాయకురాలు పావని, సుజాత, ప్రమీల, అయిలమ్మ, అనిత, జయమ్మ, పావని పాల్గొన్నారు.

సూర్యోదయ వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక


నవతెలంగాణ-ఆలేరుటౌన్



మండలకేంద్రంలో ఆది వారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానం ఆవరణలో సూర్యోదయ వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక ఎన్నికల అధికారిగా పూల నాగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతన కమిటీ అధ్యక్షులుగా దాసి సంతోష్, ఉపాధ్యక్షులుగా మొరిగాడి మల్లేష్, ముదిగొండ శ్రీకాంత్, ప్రధానకార్య దర్శిగా పంతంకృష్ణ, కార్యదర్శిగా బందెలసుభాష, కోశాధికారిగా ఆలేటి చంద్రమౌళి,పుప్పాల బీరప్ప, ఆర్గనైజేషన్ సెక్రెటరీగా సుంకరి సుజనాకుమార్, తునికి రవికుమార్,సలహాదారులుగా మంగ నర్సింహులు, పుట్టమల్లేష్‌గౌడ్,పూల శ్రవణ్‌కుమార్,పత్తి వెంకటేశ్, సముద్రాల శ్రీనివాస్, గడసంతల మధుసూదన్, తునికి దశరథ,గౌరవ అధ్యక్షులుగా గాజుల రామచంద్రయ్య, మాదాసు జోసఫ్ తదితరులు ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

మహిళల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట

నవతెలంగాణ-గుండాల



రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని,మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు.ఆదివారం మహేంద్ర యువసేన,మహిళా సంఘ బంధం బండకొత్తపల్లి ఆధ్వర్యంలో వీఓఏ గద్వాల సువర్ణ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా గర్భిణలకు న్యూట్రిషన్ కిట్ మొదలు వృద్ధ మహిళల వరకు అనేక సంక్షేమపథకాలు ప్రవేశపెట్టిందన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మన రాష్ట్రంలో ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రారంభించుకున్నా మన్నారు.ఈ కార్యక్రమం ద్వారా మన ప్రభుత్వాస్పత్రిలో అన్ని రకాల పరీక్షలు చేసి మందులు ఇస్తారని ఈ పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం గ్రామ మహిళా సంఘం సభ్యులు ఆమెను శాలువాతో సన్మానించారు. మహిళా దినోత్సవ వేడుకల్లో ఏఈఓ ఆకాంక్ష ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్,కోలుకొండ లక్ష్మీరాములు,వైస్‌ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ మూగల శ్రీనివాస్,సర్పంచులు గోపాల్ దాసు భిక్షమమ్మ వెంకన్న,పందుల రేఖ,తోటకూరి రాధిక,ఎస్ఎంసీ చైర్మెన్ గోపాల్‌దాసు రేణుక, సంఘ బంధం సభ్యులు సోమలక్ష్మీ, అండాలు,నీలమ్మ,హారిక తదితరులు పాల్గొన్నారు.

మహిళలు రాజ్యాధికారం కోసం పోరాడాలి

భువనగిరి : బహుజనులు ముఖ్యంగా మహిళలు రాజ్యాధికారం కోసం పోరాడాలని బీఎస్పీ జిల్లా మహిళా కన్వీనర్ పసునాథి సంతోష విజ్ఞప్తి చేశారు.మహిళా దినోత్సవం పురస్కరించుకొని బీఎస్పీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి బండారు రవివర్ధన్, జిల్లా అధ్యక్షులు ఉప్పల జహాంగీర్, సీనియర్ నాయకులు బట్టు రాంచంద్రయ్య, వడ్డేపల్లి దాసు, అసెంబ్లీ మహిళా కన్వీనర్ బకారం లావణ్య, పట్టణ మహిళా కన్వీనర్ పల్లెర్ల లలిత పాల్గొన్నారు.

పెంట రాములమ్మ సేవలు మరువలేనివి

భువనగిరి :మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ పెంట రాములమ్మ చేసిన సేవాలు మరువలేనివని శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాష్ తెలిపారు.ఆదివారం భువనగిరిలో పెంటరాములమ్మ దశదినకర్మకు ఆయన హాజరయ్యారు.ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.రామ్ములమ్మ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, మున్సిపల్ మాజీచైర్మెన్ పెంట నర్సింహ,శివశంకర్, కొలుపులహరినాథ్, పెంటగోపాల్, మల్లేష్,కుటుంబసభ్యులు పాల్గొన్నారు.